GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టీ-మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్

కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ నిబంధనలు ప్రకారం మీడియా (యూట్యూబ్‌లు, వెబ్‌సైట్‌లు, ఈ పేపర్స్ తదితర) గుర్తింపు కోసం చట్టపరమైన ఇబ్బంది లేకుండా అవసరం అయిన సర్టిఫికేట్ల దరఖాస్తులు ప్రాసెసింగ్ చేయబడును.

టీ- మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్ : 8500515365

సంపుటి : 6 | సంచిక : 220 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : మార్చి 26-2024 | పేజీలు : 3



కమర్షియల్ కోసం అద్దె



ఖమ్మంలోని కళ్యాణ మండపం ఆవరణంలో



నేలకొండపల్లిలో..

# టీటీడిలో ఇంటి దొంగలు

## నిరాధారణలో కళ్యాణ మండపాలు

- కమర్షియల్ అవసరాల కోసం(గ)లీజులు
- సుప్రభాతం బదులుగా సినిమా పాటలు
- ధర్మ ప్రచారం మాటున రాజకియాలు
- పని చేయని వెబ్సైటు

**టీ మీడియా, మార్చి 25, తెలంగాణ స్టేట్ బ్యూరో :**

ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఉన్న పేరుగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం రోజువారి కార్యకలాపాల్లో ఇంటి దొంగ లు ప్రవేశించారు. ఆన్లైన్ లోనే బుకింగ్ కావాల్సిన కళ్యాణ మండపాలు వెబ్ సైట్ నిలిపి వేసి ఆఫ్లైన్ పనులు కాంట్రక్టర్ ని అడ్డం పెట్టుకొని తేర లేపారు. 2019లోనే ఆన్లైన్ బుకింగ్ ప్రారంభం చేశారు. తెలంగాణలో ఈ కుంభ కోణం శృతి మించింది. టీటిడి నిబంధనలు కు విరుద్ధంగా కళ్యాణ మండపాలను కమర్షియల్ అవసరాలకు కొన్ని చోట్ల అద్దెలకు ఇవ్వటం, మరికొన్ని చోట్ల ప్రైవేట్ కళ్యాణ మండపాలు వారితో కుమ్మక్కయ్యి నిరాధారణ కు గురిచేసారు. సుప్రభాతం, ఆధ్యాత్మిక గీతాలు మాత్రమే విన పడాల్సిన ఆ మండపాల్లో సినిమా పాటలు విన పడుతున్నాయి. దేవుళ్ల విగ్రహాలు మూలానా పడేసారు. నిత్య పూజలు లేవు. దేవాలయ డ్రెస్ కోడ్ లో కనిపించాల్సిన, ప్రతీనెల వేల రూపాయలు వేతనం పొందు తున్న ఉద్యోగులు బదులుగా బినామీ లు, వారు



కళ్యాణ మండపంలో...

కూడా రోజు కూలీలు కనిపిస్తున్నారు. కనీస శుభ్రత, భద్రత అక్కడ లేవు. ఇక ధర్మ ప్రచారం అనేది లేకపోయినా ఉన్నట్లు రికార్డులు తయారు చేస్తున్నారు. ప్రచారపరిషత్ కార్యలయాలు ప్రైవేట్ పనులు, రాజకీయ కేంద్రాలు గా మారాయి.

### టీ మీడియా పరిశీలన వివరాలు..

తెలంగాణ వ్యాప్తంగా 74 చోట్ల తిరుపతి తిరుమల కళ్యాణ మండపాలు ఉన్నయి. రోజుకు రూ.15000 లుఖర్చు తో 9 రకాల శుభ కార్యక్రమాలకు అద్దెకు ఇస్తారు. అన్నిచోట్ల మంచి పార్కింగ్ స్థలం, సౌకర్యాలతో నిర్మించారు. ఇక్కడ కార్యక్రమాలు చేస్తే తిరుమల వెంకటేశ్వరుడు సన్నీధి లో చేసినట్లుగా కొంతమందికి నమ్మకం ఉంది. ప్రైవేట్ లో కావాలి అంటే ఇదే విధమైన మండపం కు రూ. 50వేలు రోజుకు అద్దె కట్టాలి. కళ్యాణ మండపం నిర్వహణ చూడటానికి ప్రస్తుతం ఒక సూపర్ వైజర్ స్థాయి వ్యక్తి ని టీటిడి నియమించింది. నిత్యము మండపం లోని విగ్రహాలు, వెంకటేశ్వరుని విగ్రహాలకు పూలు, పూజలు చేసే అయ్యా గారికి నెలవారీ బడ్జెట్ ఇస్తుంది. ఒక మైక్ ద్వారా వేకువ జామున, సాయంత్రం సుప్రభాతం మాత్రం వినిపించడం చెయ్యాలి. వీలుంటే అధ్యాత్మిక పాటలు మాత్రమే వినిపించడం చెయ్యాలి. ధర్మ ప్రచార పరిషత్ లోనూ ఇదే విధంగా చేయ్యాలి. వారు అదనంగా గ్రామాల్లో హిందూ ధర్మ ప్రచారం చెయ్యాలి. అందుకు ప్రత్యేక నిధులు టీటీడి ఇస్తున్నది.

### వీటి కోసం మాత్రమే అద్దెకు..

వివాహం, ఉపనయనం, నిశ్చితార్థం, నామకరణము (బారసాల), షష్టిపూర్తి, అన్నప్రాసన, సత్యనారాయణ వ్రతం, రిసెప్షన్ వంటి శుభకార్యాలకు టిటిడి కల్యాణమండపాలను బుక్ చేసుకోవచ్చు. కేవలం శాఖాహారం మాత్రమే అనుమతి.

### ఖమ్మం జిల్లాలో పరిశీలన చేస్తే..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 7 కళ్యాణ మండపాలను టీటీడి నిర్మాణం చేసింది. అందులో నెలకొండపల్లి లోని మండపం ముఖ ద్వారం వద్ద భక్త రామాదాసు విగ్రహాము ఏర్పాటు చేసారు. ఆ విగ్రహ దిమ్మె కూలే స్థితికి వచ్చింది. మెయిన్ గెట్ లు ఊడి పోయి 4ఏళ్ళు అయినా మరమత్తులు లేవు. భవనం పై ఉన్న పేరు కనిపించడం లేదు కాంపౌండ్ కూలింది. ఆవరణ అంత పిచ్చి మొక్కలు. వెంకటేశ్వరుని ఫోటో లు దుమ్ము ధూళి తో ఉన్నాయి. విధుల్లో అనధికార వ్యక్తి, అది కూడా రాత్రి సమయం లో మాత్రమే కాపలాగా మంచం వేసుకుని పడుకుంటారు. ఆ మంచము 24గంటలు అట్లానే ఉంటుంది ఎత్తరు కూడా.

### ఖమ్మం నగరంలో..

నగరం లోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈ మండపం పరిస్థితి నెల కొండపల్లి లాగా ఉంది. టీటీడి నిబంధనలకు విరుద్ధంగా హ్యాండీ క్రాఫ్ట్ లు చేతి తయారు చేసిన వస్తువులు అమ్మకం కోసం అని ఆంధ్రప్రదేశ్ కి చెందిన వ్యక్తి కి రోజుకు 15 వేలకు నెలపాటు కిరాయి కి అది కూడా పెళ్లిళ్ల సీజన్ లో ఇచ్చారు. అతను స్థాల్ లు పెట్టించి రోజుకు అందరి వద్దవి కలిపి రోజుకు 60వేలు వసూలు చేస్తున్నట్లు వెల్లడి అయింది. ఇక్కడ ఎటువంటి చేతి తయారు వస్థువులు కాకుండా మిషన్ పై తయారు అయినవి అమ్ముతూ.. కనీసం జిఎస్టీ కట్టకుండా జీరో వ్యాపారం కు వేదికను చేసారు. విగ్రహాలు గదిలో పెట్టి కనీసం పూజ లేదు. ఫోటోలకు దండలు లేవు. ఆవరణలో పిచ్చిచెట్లులు 5 అడుగులు ఎత్తున మొలిచినా శుభ్రం లేదు. విధుల్లో ఉండాల్సిన సూపర్ వైజర్ అడ్రెస్ లేరు. ఫోన్ లో వివరణ కోసం ప్రయత్నం చేసిన స్పందన లేదు. అక్కడ ఉన్న బోర్డుపై రాయల సీతయ్య అనే అతను కాంట్రాక్టర్ అని ఉంది. దేనికి పారిశుద్యం కా , కళ్యాణ మండపం కా అన్నది లేకపోవడం లోనే అక్రమ స్థాయి తెలియచేస్తోంది.



## రంగులద్దుకున్న తెలుగు రాష్ట్రాలు..!

**టీ మీడియా, మార్చి 25, ఢిల్లీ :**

హోలీ సంబరాలతో తెలుగు రాష్ట్రాలు రంగులద్దుకున్నాయి. చిన్నలు, పెద్దలూ రంగులు చల్లుకుంటూ వీధుల్లో పరుగులెడుతూ హుషారుతో హోరెత్తించారు. ఎపిలోనూ, తెలంగాణలోనూ ప్రజలు ప్రతి ఒక్కరి జీవితాల్లో రంగులు నిండాలని కోరుకుంటూ ఆనందోత్సాహాలతో రంగులు చల్లుకున్నారు. పలు చోట్ల కామదహనాలు కూడా జరిపారు. ఈ వేడుకల్లో భాగంగా పలుచోట్ల మహిళలు, చిన్నారులు ఆటపాటలతో అలరించారు. యువకులు సందడి చేశారు. డీజే పాటలకు డాన్సులు చేస్తూ సందడి చేశారు. ఆదివాసీ గూడాలలో హోలీ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. గిరిజనులు ఆడే ఆటపాటలు ఆదివాసుల రంగుల వేడుకలు అడవికే అందాన్ని అద్దుతాయి. అడవులతోనే మమేకమైన ఆదివాసుల సహజమైన జీవనశైలికి దురాడీ పండగ అద్దం పడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లోనూ గిరిజనుల ప్రాంతాల్లో హోలీ వేడుకలు హోరెత్తించాయి. అల్లూరి జిల్లా తాజంగిలో హోలీ సందర్భంగా రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు చేశారు. 75 అడుగుల కట్టెల దహనం ఉత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కట్టెలపై ఉన్న జెండాను పట్టుకునేందుకు స్థానికుల మధ్య పోటీ పెట్టారు. కింద పడకుండా పట్టుకునే వారికి నగదుతో ప్రోత్సాహం ఇచ్చారు. వరంగల్‌లో వినూత్నంగా టమాటలతో హోలీ చేసుకున్నారు. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ విదేశాల్లో కూడా హోలీ సంబరాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

## ఎంపీ అభ్యర్థిగా తమిళి సై నామినేషన్

**టీ మీడియా, మార్చి 25,చెన్నై :**



తెలంగాణ మాజీ గవర్నర్ తమిళి సై గురించి ప్రత్యే కంగా చెప్పాల్సిన అవస రమే లేదు. ఆమె గవర్నర్ గా ఉన్న సమయంలో రాష్ట్రంలో పలు ఆసక్తికర సంఘటనలు చోటు చేసుకున్నాయి. గవర్నర్ గా రాజీనామా చేసేటప్పుడు తెలంగాణ ప్రజలను వదిలివెళ్లడం బాధగా ఉందని పేర్కొన్న విషయం విధితమే. ఇటీవలే తెలంగాణ గవర్నర్ పదవికి తమిళసై రాజీనామా చేయడం.. ఎంపీ ఎన్నికల్లో బరిలో దిగేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకోవడం చకచకా జరిగిపోయాయి. అయితే సోమవారం నాడు మాజీ తెలంగాణ గవర్నర్ తమిళనాడులోని చెన్నై సౌత్ సెగ్మెంట్ కు ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా తమిళిసై పంచుకున్నారు. 'చెన్నై సౌత్ నియోజకవ ర్గానికి ఎన్డీఏ అలయెన్స్ అభ్యర్థిగా నామినేషన్ వేశాను' అని తమిళిసై ట్వీట్ చేశారు. ఇక, ఎంపీ ఎన్నికల వేళ తమిళనా డులో బీజేపీ ఫోకస్ చేసిన విషయం తెలిసిందే. మెజార్టీ ఎంపీ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కీలక నేతలకు ఈ సారి కాషాయ పార్టీ ఎంపీ టికెట్లు కేటాయించింది. ఇందులో భాగంగానే తమిళిసైని గవర్నర్ తప్పించి మరి ఎంపీగా బరిలో నిలిపింది.



## పండుగ రోజున ఘోర ప్రమాదం

- ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

**టీ మీడియా, మార్చి 25,బీహార్ :**

హోలీ పండుగ రోజున బీహార్‌లో ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి గుంటలో బోల్తాపడటంతో ముగ్గురు మృతి చెందగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. హోలీ పండుగ సందర్భంగా %ూ% దల్సింగ్‌సరాయ్ నుంచి బెగుసరాయ్ వైపుగా%ూ% ముజఫర్‌పూర్ నుండి జాముయికి కారులో కుటుంబం బయలుదేరింది. బచ్వారా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఝమ్తియా జాతీయ రహదారి 28 సమీపంలో వస్తుండగా కారు అదుపుతప్పి గుంటలో బోల్తాపడింది. ఈ దుర్ఘటనలో కారులో ఉన్న ముగ్గురు చనిపోయారు. మరో ముగ్గురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడినవారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. మృతులను ముజఫర్‌పూర్ జిల్లాకు చెందిన సుధీర్ కుమార్ భార్య అర్చన దేవి, వారి కుమార్తె నమ్రత కుమారి, మరో మహిళగా గుర్తించారు. గాయపడినవారిలో తండ్రి, కొడుకు, డ్రైవర్ ఉన్నారు. ముగ్గురిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వీరంతా దల్సింగ్‌సరాయ్ నుంచి బెగుసరాయ్ వైపు కారులో వెళుతున్నారని ప్రమాద ప్రత్యక్ష సాక్షి అమర్జీత్ యాదవ్ తెలిపారు. ఈ ఘటన గురించి కుటుంబ సభ్యుడు గౌతమ్ కుమార్ మాట్లాడుతూ %ూ% ముజఫర్‌పూర్ నుండి అంతా కారులో జాముయికి వెళుతున్నారని, ఈ ప్రమాదం బచ్వారా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిందని తెలిపారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సదర్ ఆస్పత్రికి తరలించారు. తదుపరి చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సీఎం ఇంట హోలీ సంబురాలు..

- మనువడితో సెలబ్రేట్ చేసుకున్న రేవంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 25, హైదరాబాద్:**

తెలుగు రాష్ట్రాల్లో హోలీ సంబురాలు ఘనంగా హోరెత్తించాయి.. యువతీ యువకులు రెయిన్స్ డాన్సులు చేస్తూ ఆకట్టుకున్నారు. ఇక రాజకీయ నాయకులు కూడా రంగులతో తడిసిపోయారు. హోలీ వేడుకల్లో సీఎం రేవంత్ ప్రత్యేకంగా నిలిచారు .పిల్లల నుంచి పెద్దల వరకు రంగుల జడిలో తడిసిపోతున్నారు. యువతీ యువకులు రెయిన్స్ డాన్సులు చేస్తూ ఆకట్టుకున్నారు. ఇక రాజకీయ నాయకులు కూడా రంగులతో తడిసిపోయారు. యువతీ యువకులు రెయిన్స్ డాన్సులు చేస్తూ ఇక రాజకీయ నాయకులు కూడా రంగులతో తడిసిపోయారుఇక హోలీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రజలందరికీ రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత, సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంగుల పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఇక హోలీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రజలందరికీ రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత, సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంగుల పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.సంప్రదాయ పద్ధతుల్లో సహజ రంగులను ఉపయోగించి హోలీ పండుగను జరుపుకోవాలని సీఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొత్త ప్రభుత్వంలో 'ప్రజా పాలన'లో సంక్షేమం, అభివృద్ధి ఫలాలు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంప్రదాయ పద్ధతుల్లో సహజ రంగులను ఉపయోగించి



హోలీ పండుగను జరుపుకోవాలని సీఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొత్త ప్రభుత్వంలో 'ప్రజా పాలన'లో సంక్షేమం, అభివృద్ధి ఫలాలు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సెలబ్రేషన్స్ లో భాగంగా సీఎం రేవంత్ మనవడితో కలిసి సరదాగా జరుపుకున్నారు. సంబురాల్లో సీఎం సతీమణి కూడా ఉన్నారు. ప్రస్తుతం రేవంత్ హోలీ ఫొటోలు వైరల్ గా మారాయి. సెలబ్రేషన్స్ లో భాగంగా సీఎం రేవంత్ మనవడితో కలిసి సరదాగా జరుపుకున్నారు. సంబురాల్లో సీఎం సతీమణి కూడా ఉన్నారు. ప్రస్తుతం రేవంత్ హోలీ ఫొటోలు వైరల్ గా మారాయి.ప్రతినిత్యం అధికారిక కార్యక్రమాలు, రివ్యూలు, మీటింగ్స్ తో బిజీగా ఉండే ముఖ్యమంత్రి హోలీ సంబురాలను ఇలా జరుపుకున్నారు. ప్రతినిత్యం అధికారిక కార్యక్రమాలు, రివ్యూలు, మీటింగ్స్ తో బిజీగా ఉండే ముఖ్యమంత్రి హోలీ సంబురాలను ఇలా జరుపుకున్నారు.

## రాహుల్‌కి పోటీగా కేరళ బిజెపి చీఫ్

**టీ మీడియా, మార్చి 25,న్యూఢిల్లీ :**




లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి పోటీగా కేరళ బిజెపి చీఫ్ కె.సురేంద్రన్ బరిలోకి దిగనున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ వయనాడ్, యుపిలోని అమేథీ నుండి పోటీ చేశారు. వయనాడ్ నియోజకవర్గం నుండి లోక్‌సభ సభ్యునిగా గెలుపొందగా, యుపిలోని అమేథీలో ఓడిపోయారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో, సురేంద్రన్ పథనంతిట్ట నియోజకవర్గం నుండి బరిలోకి దిగారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థి అంటోనీ చేతిలో ఓడిపోయారు. కాంగ్రెస్, సిపిఎం తర్వాత మూడవస్థానంలో నిలిచారు. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో మంజేశ్వరం నుండి కేవలం 89 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2019లో నిర్వహించిన ఉప ఎన్నికల్లో కూడా ఓటమిపాలయ్యారు. అయినప్పటికీ సురేంద్రన్‌ను 2020లో కేరళ బిజెపి అధ్యక్షుడిగా నియమించింది. శబరిమల ఆలయంలోకి ఏ వయస్సు మహిళలైనా వెళ్లి పూజలు చేయవచ్చని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. హిందూ విలువలపై దాడిగా ఆరోపిస్తూ బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా పలు నిరసనలు చేపట్టింది. పథనంతిట్టలో నిర్వహించిన ఈ నిరసనలకు సురేంద్రన్ నేతృత్వ వహించడంతో .. రాహుల్ గాంధీకి పోటీగా బిజెపి సురేంద్రన్‌ను బరిలోకి దింపింది. బిజెపి విడుదల చేసిన ఐదవజాబితాలో సురేంద్రన్‌తో పాటు బాలీవుడ్ నటి కంగనా రనౌత్, కోల్‌కతా హైకోర్టు మాజీ జడ్జి అభిజిత్ గంగోపాధ్యాయ పేర్లను కూడా ప్రకటించింది. కంగనారనౌత్ హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుండి బరిలోకి దిగుతుండగా, మాజీ జడ్జి అభిజిత్ గంగోపాధ్యాయ బెంగాల్‌లోని తమ్లుక్‌నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నట్లు ప్రకటించింది.

## ఆ నినాదాలను విడిచిపెట్టే ధైర్యం మీకు ఉందా

- ముఖ్యమంత్రి పినరయి విజయన్

**టి మీడియా, మార్చి 25, మలప్పురం :**



'భారత్ మాతా కీ జై' , 'జై హింద్' అంటూ మొదట ముస్లింలే నినదించారని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వ్యాఖ్యానించారు. ఆ నినాదాలను విడిచిపెట్టే ధైర్యం మీకు ఉందా? అని సంఘ్ పరివార్ నేతలను నిలదీశారు. వివాదాస్పద సిఎఎని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం వరుసగా చేపడుతున్న నాలుగవ ర్యాలీ సోమవారం ముస్లింలు అధికంగా ఉండే ఉత్తర కేరళలో కొనసాగింది. ఈ సందర్భంగా విజయన్ ప్రసంగించారు. దేశ చరిత్రలో, స్వాతంత్ర్య పోరాటంలో పలువురు ముస్లిం పాలకులు, పలువురు అధికారులు , వ్యక్తులు కీలక పాత్ర పోషించారని అన్నారు. చరిత్రలో ఇందుకు అనేక సాక్ష్యాలు ఉన్నాయని.. అజీముల్లా ఖాన్ అనే ముస్లిం వ్యక్తి 'భారత్ మాతా కీ జై ' అనే నినాదాన్ని

మిగతా 2 లో

## ఐపీఎల్ 2024: రెండో విడత షెడ్యూల్ విడుదల

**టీ మీడియా, మార్చి 25,న్యూఢిల్లీ :**




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 ఎడిషన్ రెండో విడత షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించింది. తొలి విడతలో 21 మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను మాత్రమే విడుదల చేసిన బీసీసీఐ.. తాజాగా మిగతా 53 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ప్రకటించింది. దేశంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఐపీఎల్ షెడ్యూల్‌ను విడతల వారీగా ప్రకటించారు. రెండో విడత షెడ్యూల్ మ్యాచ్‌లు ఏప్రిల్ 8 నుంచి ప్రారంభమవుతాయి. ఈ విడత ఆరంభ మ్యాచ్‌లో సీఎస్‌కే.. కేకేఆర్‌తో తలపడనుంది. ఈ సీజన్ ఫైనల్ మ్యాచ్ మే 26న చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా జరుగనుంది. మే 21న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా క్వాలిఫయర్-1, మే 22న అదే నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఎలిమినేటర్ మ్యాచ్, మే 24న చెపాక్ వేదికగా క్వాలిఫయర్-2 జరుగనున్నాయి. ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లన్నీ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతాయి.

# కాక రేపుతున్న నాగర్ కర్నూల్ రాజకీయం

- ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు
- ముగ్గురు నేతలకు కత్తిమీద సామే

**టీ మీడియా, మార్చి 25,నాగర్ కర్నూల్:**

పార్లమెంట్ నుంచి పోటీకి అభ్యర్థులు ఖరారయ్యారు. ఇక ప్రచారాన్ని హోరెత్తించనున్నారు మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు. ఇప్పటికే బీజేపీ అభ్యర్థిగా భరత్ ప్రసాద్ ప్రచారాన్ని ప్రారంభిచారు. తాజాగా బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు సైతం ఖరారు కావడంతో ప్రజల్లోకి వెళ్లేందుకు నేతలు ప్రణాళికలు రచిస్తున్నారు. కందనూలులో పార్లమెంట్ ఎన్నికల హడవిడి హోరెత్తనుంది. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనతో ఎన్నికల ముఖచిత్రం సరికొత్తగా రూపుదిద్దుకుంది. బీజేపీ నుంచి భరత్ ప్రసాద్, కాంగ్రెస్ నుంచి మల్లు రవి, బీఆర్ఎస్ నుంచి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు ఆయా పార్టీల్లో టికెట్ కోసం ఫైట్ జరగగా ఇప్పుడు అభ్యర్థిత్వాలు ఖరారు కావడంతో పోరు తారాస్థాయికి చేరింది. అందరికంటే ముందుగానే కమలం పార్టీ నాగర్ కర్నూల్ అభ్యర్థిని ప్రకటించి ప్రచారాన్ని సైతం ప్రారంభించింది. ఎంపీ రాములు కుమారుడు, కల్వకుర్తి జడ్పీటీసీ భరత్ ప్రసాద్ తొలిసారి తన అదృష్టాన్నిపరీక్షించుకునేందుకు



ఎన్నికల సంగ్రామంలోకి దిగారు. మరోవైపు కాంగ్రెస్ నుంచి సీనియర్ నేత మల్లు రవి చివరిసారిగా బరిలో నిలుస్తున్నారు. ఇప్పటికే ఇదే స్థానం నుంచి రెండు సార్లు ఎంపీగా విజయం సాధించిన చరిత్ర ఆయనకు ఉంది. ఇక ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సైతం తొలిసారి పార్లమెంట్ ఎన్నికల బరిలోకి దిగుతున్నారు.

### ఆ సామాజిక వర్గం ఓట్లే కీలకం

రిజర్వ్ స్థానం కావడంతో ప్రధాన పార్టీలు అచితూచి అడుగులు వేస్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న మాదిగ సామాజిక వర్గం ఓట్లను ఆకర్షణే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు పార్టీలు మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేతలనే అభ్యర్థులుగా బరిలోకి దింపాయి. కాంగ్రెస్ పార్టీ మాత్రం రాష్ట్రంలో అధికారంలో ఉండడం, పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో 5చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బలం, అలాగే మల్లు రవికి నియోజకవర్గంతో ఉన్న అనుబంధాన్ని విశ్వసిస్తూ అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాలు, దేశవ్యాప్తంగా ఎన్నికల అంశాలు నియోజకవర్గంలో ప్రభావం చూపే అవకాశం ఉంది. తండ్రి అడుగుజాడలో తొలిసారి పార్లమెంట్ లో అడుగు పెట్టాలని బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ సర్వశక్తులు ఒడ్డేందుకు సిద్ధమయ్యారు. అటూ మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ భవిష్యత్?కు ఈ ఎన్నిక కీలకం కానుండడంతో ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. చివరిసారి బరిలో ఉంటానని చెబుతున్న మల్లు రవి సైతం విజయంపై ధీమాగా కనిపిస్తున్నారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో వస్తున్న మార్పులు నాగర్ కర్నూల్?లో తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. రిజర్వ్ స్థానం కావడంతో ఆ వర్గాల ఓట్లను ఆకర్షించేందుకు పార్టీలు ప్రత్యేక కార్యచరణ చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి.



# కొల్లాపూర్‌లో మిన్నంటిన హెూలీ సంబరాలు

- హెూలీ వేడుకల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి

**టి మీడియా, మార్చి 25, చిన్నంబావి:**

కొల్లాపూర్ పట్టణం లో పట్టణ ప్రజలు ఘనం గా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. హెూలీ పండుగ వేడుకల్లో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని కొల్లాపూర్ ప్రజల కు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పట్టణ ప్రజలు మంత్రి జూపల్లి కృష్ణారావు,తో ఒకరికొకరు రంగులు పూసుకుని ఆహ్లాదకరమైన వాతావరణం లో స్నేహపూర్వక భావం తో హెూలీ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో కొల్లాపూర్ పట్టణ కౌన్సిలర్ లు,మండల ఇతర ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# లండన్‌లో ప్రమాదవశాత్తూ భారతీయ విద్యార్థిని మృతి

- సైకిల్‌పై వెళ్తుండగా ఢీకొట్టిన ట్రక్కు

**టీ మీడియా, మార్చి 25, న్యూఢిల్లీ :**

33 ఏళ్ల భారతీయ విద్యార్థిని గతవారం సెంట్రల్ లండన్‌లో జరిగిన ప్రమాదంలో మృతిచెందింది. ఇంటికి తిరిగి సైకిల్‌పై వెళ్తు సమయంలో ట్రక్కు ఢీకొట్టడంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది. గతంలో నీతి ఆయోగ్‌లో పనిచేసిన చెయిస్తా కొచ్చర్.. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ చదువుతోంది. ది లండన్ ఈవెనింగ్ స్టాండర్డ్ ప్రకారం.. ఈ ప్రమాదం మార్చి 19న రాత్రి 8.30 గంటలకు (భారత స్థానిక కాలమానం ప్రకారం) జరిగింది.ప్రమాదం జరిగిన తర్వాత ఫారింగ్‌డన్, క్లర్కెన్‌వెల్ పోలీసులు చేరుకున్నారు. చెయిస్తా కొచ్చర్ తీవ్రంగా గాయపడినట్లు గుర్తించారు. అప్పటికే ఆమె మృతిచెందినట్టుగా మెట్రోపాలిటన్ పోలీసులు వెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆమె భర్త ప్రశాంత్ చెయిస్తా కన్నా కొంచెం ముందుగా వెళ్తున్నాడు.



అయితే, ఆమెను ట్రక్కు ఢీకొట్టగానే రక్షించడానికి పరుగెత్తాడు. అప్పటికే కొచ్చర్ అక్కడికక్కడే మృతి చెందింది. అయితే, నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ ఆమె మరణ వార్తను ఆన్‌లైన్ పోస్ట్‌లో షేర్ చేశారు.చెయిస్తా కొచార్.. లైఫ్ ప్రోగ్రామ్‌లో నాతో కలిసి పనిచేశారు. ఆమె (చ%బాజు%)లో బిహేవియరల్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేయడానికి వెళ్ళింది. లండన్‌లో సైక్లింగ్ చేస్తున్న సమయంలో ఓ ట్రక్ ఆమెను ఢీకొట్టడంతో మరణించింది. ఆమె చాలా తెలివైనది. ఎంతో ధైర్యవంతురాలు కూడా. ఎల్లప్పుడూ సంతోషంగా ఉండేది. కానీ, చాలా త్వరగా మా అందరి నుంచి దూరంగా వెళ్లిపోయింది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను' అని కాంత్ పోస్టులో పేర్కొన్నారు

**తండ్రి ఎస్పీ కొచ్చర్ తీవ్ర భావోద్వేగం :**

మరోవైపు.. లండన్‌లోని ఆమె తండ్రి లెఫ్టినెంట్ జనరల్ ఎస్పీ కొచ్చర్ (రిటైర్డ్) కూడా లింక్‌డిన్ వేదికగా స్పందించారు. తన కుమార్తెతో జ్ఞాపకాలను తీవ్ర భావోద్వేగంతో షేర్ చేశారు. 'నేను ఇప్పటికీ లండన్‌లో నా కుమార్తె చెయిస్తా కొచ్చర్ మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాను. మార్చి 19న ఆమె పీహెచ్‌డీ చేస్తున్న ఎల్ఎస్ఈ నుంచి తిరిగి సైకిల్‌పై వెళుతుండగా ఆమెను ట్రక్కు ఢీకొట్టింది. నా కూతురు మాతో ఇక లేదనే నిజాన్ని ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నాను' అంటూ ఆయన తెలిపారు.

గతంలో గురుగ్రామ్‌లో నివసించిన చెయిస్తా కొచ్చర్.. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఆర్గనైజేషనల్ బిహేవియర్ మేనేజ్‌మెంట్‌లో పీహెచ్‌డీ చేసేందుకు గత సెప్టెంబర్‌లో లండన్ వెళ్లింది. అంతకుముందు ఢిల్లీ యూనివర్సిటీ, అశోకా యూనివర్సిటీ, పెన్సిల్వేనియా, చికాగో యూనివర్సిటీల్లో ఆమె చదువుకున్నారు. చెయిస్తా కొచ్చార్ లింక్‌డిన్ ప్రొఫైల్ ప్రకారం.. 2021-23 మధ్య కాలంలో నీతి ఆయోగ్‌లోని నేషనల్ బిహేవియరల్ ఇన్‌సైట్స్ యూనిట్ ఆఫ్ ఇండియాలో సీనియర్ అడ్వైజర్‌గా పనిచేసింది.

## ఆ నినాదాలను విడిచిపెట్టే ధైర్యం మీకు ఉందా

(మొదటిపేజీ తరువాయి...)

రూపొందించారని అన్నారు. అలాగే అబిద్ హసన్ అనే దౌత్యవేత్త 'జై హింద్' అనే నినాదాన్ని లేవనెత్తారని చెప్పారు.ఇక్కడికి వచ్చిన కొందరు సంఘ్ పరివార్ నేతలు తమ ముందు కూర్చున్న వారిని 'భారత్ మాతాకీ జై ' అని నినాదాలు చేయాలని కోరారు. అయితే ఆ నినాదాన్ని ఎవరు మొదట రూపొందించారు. ఆ వ్యక్తి పేరు అజిముల్లా ఖాన్ అని వారికి తెలుసో లేదో తనకు తెలియదని అన్నారు. ఈ నినాదాన్ని ముందుకు తెచ్చింది ముస్లిం కావడంతో ఆ నినాదాన్ని ఆపేస్తారో లేదో కూడా తనకు తెలియదని వ్యాఖ్యానించారు.మొఘల్ చక్రవర్తి షాజహాన్ కుమారుడు దారా షికో 50కి పైగా ఉపనిషత్తులను సంస్కృత గ్రంథం నుండి పర్షియన్ భాషలోకి అనువదింప చేయడంతో ఆ భారతీయ గ్రంథాలు ప్రపంచమంతటా చేరాయని అన్నారు. ముస్లింలను భారత్ నుండి వెళ్లగొట్టాలనుకుంటున్న సంఘ్ పరివార్ నేతలు, కార్యకర్తలు ఈ చారిత్రక విషయాలను తెలుసుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఇతరులతో పాటు ముస్లింలు కూడా కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా విజయన్ గుర్తు చేశారు.



## రైతులకు మేలు జరిగితే.. కాంగ్రెసోళ్ల లాగా అసూయ పడం

- ఎమ్మెల్యే హరీశ్‌రావు

**టీ మీడియా, మార్చి 25, హైదరాబాద్ :**

రాష్ట్రంలోని రైతాంగానికి రైతుబంధు ఇచ్చి మేలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు రైతుబంధు ఇచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయినా రైతుబంధు రాలేదు. అధికారంలోకి రాగానే రూ. 15 వేలు ఇస్తామని నమ్మబలికే ప్రయత్నం చేశారు. మేం కాంగ్రెస్ లాగా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయం. వెంటనే రైతుబంధు ఇవ్వమని కోరుతున్నాం. నష్టపోయిన పంటకు ఎకరాకు రూ. 25 వేలు నష్ట పరిహారం సాయం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులకు మేలు జరిగితే.. మేం కాంగ్రెసోళ్ల లాగా అసూయ పడం, ఫిర్యాదు చేయం. స్వాగతిస్తాం.. రాజకీయాల కంటే రైతు ప్రయోజనాలు ముఖ్యం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# పండుగ పూట బెల్లం తక్కువ ధరకు అమ్మాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్

**టీ మీడియా, మార్చి25, వనపర్తి బ్యూరో :**

కిరాణా షాపుల్లోనే అమ్మాలి.వర్తక సంఘం, పేరిట కార్పొరేట్ సంస్థలైన రిలయన్స్, మోర్ షాపుల్లో అధిక ధరకు అమ్మడం బంద్ చేయాలి. అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ కోరారు. గత ఐదు సంవత్సరాలుగా వనపర్తి లో కిరాణా షాపుల్లో బెల్లం అమ్మకుండా వర్తక సంఘం పేరిట అమ్మటాన్ని నిరసిస్తూ వస్తున్నాం ప్రభుత్వం మారినా వ్యవస్థ మారలేదు అనడానికి నిదర్శనం ఇలాంటి సాక్షాలే.గతంలో తప్పులు ఇప్పుడు ఎలా ఒప్పుఅవుతాయి. సంఘాల పేరిట కొందరు మాత్రమే ప్రజలను మోసం చేయడం ఆపాలి. బీద కిరాణా షాపులు అన్నీ వస్తువులు అమ్ముకుంటున్నప్పుడు బెల్లం ఎందుకు అమ్ముకోకూడదు. నిషేధిత బెల్లం మాత్రమే అమ్మకూడదు. పండగ పూట తెల్ల బెల్లం అందరూ అమ్ముకోవచ్చు. గత సంవత్సరం ఎక్సైజ్ సీఐ చెప్పిన మాట ప్రకారం ప్రతికిరాణంలో తెల్లబెల్లాన్ని అమ్ముకోవచ్చు కానీ కొందరు అధికారులతో కుమ్మక్కై లోడ్ ప్రకారం బెల్లం తేస్తూ అధిక ధరకు కిరాణాలకు ఇవ్వడం వలన సామాన్య ప్రజలపై కిలో కనిసము 30 రూపాయలు చొప్పున భారం పడుతుంది. దీన్ని అరికట్టాలని గత రెండు సంవత్సరాలుగా ఐక్యవేదిక పోరాడుతుంది. సోమవారం కొత్త సంఘం వారితో మాట్లాడి ఇప్పుడున్న బెల్లం 55 రూపాయలకు పండగ పూట 50 రూపాయలకే అమ్మాలని చెప్పడంతో వారు ఒప్పుకొని రేపటినుండి అదేవిధంగా చేస్తామని చెప్పడంతో వారికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రజలకు సేవ చేయండి కానీ, శావ చేయవద్దు అని తెలుపడం జరిగింది. బెల్లం ఒక వేళ 50 రూపాయల కంటే ఎక్కువగా అమ్మితే వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ వారిని కలెక్టర్ ని కోరడం జరిగుతుంది అన్నారు.




## హెూలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

- సిపి శ్రీనివాసులు

**టీ మీడియా, మార్చి 25, గోదావరిఖని:**

పెద్దపల్లి, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు అన్నారు. శుభాకాంక్షలు తెలిపి,రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ హెూలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపి, రంగులమయం చేయాలని సీపీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో కూడా హెూలీ సంబరాల్లో పాల్గొని, పోలీస్ అధికారులకు, సిబ్బంది ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, మంచిర్యాల ఏసిపి ఆర్. ప్రకాష్, ఏ ఆర్ ఎస్ సి పి సురేంద్ర, కమిషనరేట్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, రామగుండంకమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, సిబ్బంది పాల్గొన్నారు.



## హోలీ వేడుకలు

**టీ మీడియా, మార్చి 25, ముదిగొండ**

మండలంలోని వెంకటాపురం గ్రామంలో హోలీ వేడుకలు యూత్ సభ్యులు, చిన్నారులు, మహిళలు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఘనంగా నిర్వహించుకున్నారు. సెల్ ఫోన్‌లో సెల్ఫీలు దిగుతూ యువత సరదాగా గడిపారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లి హెూలీ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్తులు, చిన్నారులు పాల్గొన్నారు.



## ఒక్క కేజ్రీవాల్‌ను జైల్లో పెడితే వేల మంది కేజ్రీవాల్‌లు ఉద్భవిస్తారు

- ఢిల్లీ మంత్రి అతిషి

**టీ మీడియా, మార్చి 25, ఢిల్లీ :**

ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఆ పార్టీకి చెందిన కీలక నాయకురాలు, ఢిల్లీ మంత్రి అతిషి మరోసారి తీవ్రంగా స్పందించారు. బీజేపీ సర్కారు కుట్రపూరితంగా అక్రమ కేసు బనాయించి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయించిందని, సరైన ఆధారాలు లేకున్నా ఆయనను జైల్లో పెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నదని ఆమె ఆరోపించారు. బీజేపీ నేతలు ఒక్క కేజ్రీవాల్‌ను జైల్లో పెడితే.. వేల మంది కేజ్రీవాల్‌లు పుట్టుకొస్తారని వ్యాఖ్యానించారు.'మీరు అర్వింద్ కేజ్రీవాల్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే అనుకుంటున్నారు. కానీ ఆయన కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు. ఆయన ఒక ఆలోచన. మీరు ఒక్క అర్వింద్ కేజ్రీవాల్‌ను జైల్లో పెడితే.. ఆయన నుంచి ప్రేరణ పొంది దేశంలో వేల మంది అర్వింద్ కేజ్రీవాల్‌లు పుట్టుకొస్తారు' అని బీజేపీ సర్కారు తీరుపై అతిషి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ఆప్ ప్రధాన కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం ఆమె మీడియాతో మాట్లాడారు.



## ఘనంగా హెూలీ వేడుకలు

**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :**

ఆత్మకూరు మండల కేంద్రంలో ఘనంగా హెూలీ సంబరాలు లో మునిగి తేలిన యువకులు మహిళలు చిన్నారులు చిన్న పెద్ద కుల మత వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి ఆటపాటలతో ఆనందోత్సాహాలతో హెూలీ పండుగ రంగురంగులతో జరుపుకున్నారు. పురపాలక చైర్మన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిలర్స్ నడుమ హెూలీ వేడుకలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల్ మాజీ అధ్యక్షులు ఎండి రహమతుల్లా తన కార్యాలయంలో కార్యకర్తల నడుమ హెూలీ వేడుకలు జరుపుకున్నారు. హెూలీ వేడుకల్లో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు వైస్ చైర్మన్ ఎనుముల విజయ్ భాస్కర్ రెడ్డి, అశ్విన్ కుమార్, మండ్ల రామకృష్ణ, మొగిలి గంగాధర్ గౌడ్, మొగిలి శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, రాయచూరు పరమేష్, నల్గొండ శ్రీనివాసులు, వల్లభ్ దాస్ అనిల్ కుమార్ గౌడ్, రామ లక్ష్మారెడ్డి, ఎస్టిడి శ్రీనివాసులు, చాప్పత్త శ్రీను, యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో ఎడ్లబండి పోటీలు

**టీ మీడియా, మార్చి 25, ఎండపల్లి :**

ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లోని వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో, ప్రతి యేట జరిగే ఎడ్లబండ్ల పోటీలో ఆయా మండలాల నుండి వచ్చిన, 27 ఎడ్లబండ్ల పోటీదారులు పాల్గొన్నారు,ఈ పోటీలో గెలుపొందిన ప్రథమ బహుమతి పొట్లపల్లి సాగర్ ఆచాలాపూర్ విజేతకు,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ పల్లవి, పావుతులం బంగారం బహుకరించారు. రెండవ విజేత పెంచాల లక్ష్మణ్ కు, 10తులాల వెండిని భూసారపు రమేష్,గొల్లపల్లి శంకర్ గౌడ్ బహుమతి అందజేశారు. తృతీయ బహుమతి గెలుపొందిన విజేత పొన్నం రిత్విక్ గుల్లకోట కు 05 తులాల వెండిని అంకమల్ల శోభన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాన మారుతి మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ భూసారపు రమేష్ గొల్లపల్లి శంకర్ రేణిగుంట శ్రీనివాస్ గుండా గంగయ్య జల్లెళ్ల కనకయ్య శ్రీనివాస్ ఎడ్లబండ్ల పోటీ దారులు భక్తులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రకృతి ప్రసాదించే పండుగ హోలీ




**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :**
వసంత రుతువు రాకతో ప్రకృతిలో వచ్చే మార్పుకు సంకేతంగా జరుపుకునే పండుగ హోలీ అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.వనపర్తి పట్టణంలో సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో సోమవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రకృతిలో మాదిరిగానే మనిషి జీవితంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయని వాటన్నిటినీ అధిగమిస్తూ సంవత్సరానికి ఒక సారి ఎలాంటి భేదభావం లేకుండా అందరు కలిసి రంగులతో జరుపుకునే పండుగ హోలీ అని ఆయన పేర్కొన్నారు.ఇది భారతీయుల సామాజిక సాంస్కృతిక జీవన ప్రత్యేకతను ప్రబోధిస్తుందని తెలిపారు. నిర్వాహకులు న్యూ టౌన్ కాలనీ పార్క్ లో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ కేరిం తలతో పె లీని జరుపుకున్నారు. ఈనాటి హోలీ సంబరాలలో ప్రజా వైద్యశాల వైద్యులు డా.మురళీధర్, డా.శారద,కళా వేదిక ప్రతినిధులు జనజ్వాల, బైరోజు చంద్ర శేఖర్, సత్తార్, గంధం నాగరాజు, బండారు శ్రీనివాస్, బుచ్చిబాబు, ఆర్.డి.యస్, సఖీ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు చిన్నమ్మ థామస్, మింట్ రోసి, రీటా,శ్రీలక్ష్మి, కవిత, శ్రావణి, యస్. చంద్ర శేఖర్,రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు



**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :**
పెద్దమందడి హోలీ పండుగ సందర్భంగా మండలంలోని వెల్టూరు గ్రామ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నిత్య జీవనంలోని కష్టాలను కాసేపు మరచి అందరితో కలిసిమెలిసి కేరింతలతో ఆనందోత్సవాలతో హోలీ పండగ జరుపుకున్నారు. ఒకరినొకరు రంగులు పూసుకొని ఆహ్లాదకరమైన వాతావరణంలో స్నేహపూర్వక భావంతో హోలీ సంబరాలు జరుపుకున్నారు. హోలీ పండుగ భారతీయ సామాజిక సంస్కృతిక జీవన ప్రత్యేకతలు చాటుతుందని అన్నారు .గ్రామ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కుమ్మరి కొండన్న, గుండెల ఆంజనేయులు, సతీష్, ఆనంద్, బండి ప్రవీణ్, ప్రేమ సాగర్,ధర్మేందర్, దయ్యాల నాగన్న, వడ్డే శేఖర్, శ్రీరాం సాగర్, శివానంద, రంజిత్ గౌడ్, లక్ష్మణ్, కుమ్మరి జితేందర్, కావాలి రవి తదితరులు హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను అసభ్య పదజాలంతో దూషించిన వార్డు కౌన్సిలర్

- సపాయి కార్మికులంటే అంత చులకననా..
- కౌన్సిలర్ క్షమాపణలు చెప్పాలని మున్సిపల్ కార్మికుల డిమాండ్



**టీ మీడియా, మార్చి 25, రామకృష్ణాపూర్ :**
క్యాతనపల్లి మున్సిపాలిటీ లో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు ప్రతి సంవత్సరం లాగానే హోలీ మామూళ్ల కోసం ఆదివారం ఉదయం విధులు ముగించుకొని తొమ్మిదవ వార్డుకు వెళ్తుండగా దుకాణం వద్ద ఉన్న కౌన్సిలర్ తిరుపతికి కార్మికులు నమస్తే చెప్పిన క్రమంలో తన నోటికి వచ్చిన అసభ్య పదజాలంతో దూషిస్తూ, బెదిరింపులకు పాల్పడుతూ, కొట్టడానికి రావడం జరిగింది. కాలనీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ,ప్రజల ఆరోగ్యాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్న సపాయి కార్మికులపై దౌర్జన్యానికి దిగిన తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం కార్మికులు నల్ల రిబ్బన్లు ధరించి విధులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహేందర్, తిరుపతి,దేవవరం,రాజు,శ్రీనివాస్,శంకర్,సురేష్,రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## రంగుల హోలీ ఘనంగా జరుపుకున్న పోలీసులు



**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందాలాల్ పవర్ ఐఏఎస్, గద్వాల జిల్లా ఎస్పీ రీతి రాజ్, వనపర్తి అడిషనల్ కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వార్, కుటుంబ సమేతంగా వెళ్లి హోలీ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపిఎస్ జిల్లా పోలీసులతో కలిసి హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పరేడ్ మైదానం నుండి పోలీసులు బ్యాండ్ మేళాలతో ఎస్పి క్యాంప్ కార్యాలయానికి చేరుకొని తిరిగి పెరేడ్ గ్రౌండ్ వరకు వచ్చి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందనాల్ పవర్ , గద్వాల జిల్లా ఎస్పీ, వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎస్పీ తో కలిసి ఆనందోత్సవాల నృత్యాలు చేస్తూ, పోడి రంగులు చల్లుతూ సందడి చేశారు. అనంతరం జిల్లా పోలీసులకు వారి కుటుంబ సభ్యులకు, జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు అందించారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సంబరాల్లో అదనపు ఎస్పీ శ్రీ వీరారెడ్డి , డీఎస్పీ లు జె వెంకటేశ్వరరావు, కృష్ణ కిషోర్, సిఐ నాగభూషణం, ఫఫ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, జిల్లాలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేరికల పైన ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదా.?

- టిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్



**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :**
రాష్ట్ర ముఖ్యమంత్రికి రైతాంగ సమస్యలు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యాడని కేవలం కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీల నాయకులు చేర్చుకోవడంలో ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల పైన రైతు సమస్యల పైన ఎందుకు లేదని భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ప్రశ్నించారు, సోమవారం ఆయన గౌతమ్ న్యూస్ ప్రతినిధులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్రంలోని మంత్రులు ఎమ్మెల్యేలు కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంలో చూపిస్తున్న శ్రద్ధ ఆసక్తి ప్రజా సమస్యల పైన రైతు సమస్యల పైన ఎందుకు చూపించడం లేదని ఆయన ప్రశ్నించారు. యాసంగి సీజన్ పూర్తి కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు రైతుబంధు నిధులు విడుదల చేయకపోవడం కారణం ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు, ఒకపక్క రాష్ట్ర రైతంగం సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల లక్షలాది ఎకరాలు పంట నష్టం జరిగినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 20,000 ఎకరాల్లో మాత్రమే పంట నష్టం జరిగిందని అంచనా చేసినట్లు తప్పుడు ప్రచారాన్ని తప్పుడు రిపోర్టులను సృష్టిస్తుందని ఆయన అన్నారు. రైతాంగ సమస్యలతో పాటు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కూడా అమలు చేయకుండా కేవలం పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కపటం నాటకాలు ఆడుతుందని ఆయన ఎద్దేవా చేశారు. రేపటి నుండి ఎండిన పంటలను పరిశీలించి రైతులను ఆదుకునేందుకు ఉద్యమాలు చేపడతామని నందిమల్ల అశోక్ అన్నారు, రైతులు తీవ్ర కరువును ఎదుర్కొంటుంటే కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలు గాలికి వదిలి పార్టీ ఫిరాయింపులకు పాలపడడాన్ని బి.అర్.ఎస్ పార్టీ అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 10ఏండ్ల కె.సి.అర్ పాలనలో వేసవిలో చెరువులు అలుగులు దుంకి రైతులు సాగు,తాగు నీరు పుష్కలంగా ఉండేవని రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉంటే, కాంగ్రెస్ పార్టీ పాలనలో చెరువులు, కుంటలు బావులు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ వేసిన పంటలు ఎండిపోయి చేతికి వచ్చిన పంట పశువులకు మేతగా మారింది. పంటలను కాపాడడానికి బోర్లు వేసి రైతులు అప్పుల పాలు అవుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు బ్యాంకులు రుణాలు చెల్లించాలని నోటీసులు ఇవ్వాడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. 100రోజుల రేవంత్ రెడ్డి పరిపాలనలో 20లక్షల ఏకరాల పంట ఎండిపోయింది అని 180మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఋణ మాఫితో పాటు రైతులకు ఇచ్చిన హామీలు రైతు బంధు,రైతు బరోసా,ధాన్యం కొనుగోలుపై 500బోనస్ ఇచ్చి ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రేపటి నుండి నియోజక వర్గంలోనీ బిఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో ఎండిన పంటలను పరిశీలించి వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతుల పక్షాన పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్ప ఆరు గ్యారెంటీల పథకం అమలు కాదు అనే విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదు ఆరు గ్యారంటీల పథకం అమలు కావడం సాధ్యం కాదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయమాటలను నమ్మకుండా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా ఆలోచించాలని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలని ఆయనే సందర్భంగా కోరారు.

# అరటి పంటను నాశనం చేసిన అడవి పందులు

- నష్టపరిహారం అందించాలంటున్న రైతులు
- పంటలను కాపాడుకునేందుకు అన్నదాతల అగచాట్లు



**టీ మీడియా, మార్చి 25, మహానంది:**
అడవి పందుల దాడి నుంచి తమ పంట పొలాలను కాపాడుకోవడానికి రైతులు రాత్రి సమయాల్లో కాపు కాస్తున్నారు. అయినప్పటికీ అడవిపందులు అర్ధరాత్రి గుంపులు గుంపులుగా వచ్చి పంటను ధ్వంసం చేసి పోతున్నాయి.మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని అంకిరెడ్డి చెరువు సమీపంలోని అరటి తోటను అడవి పందులు తీవ్రంగా నష్ట పరిచాయని, గాజులపల్లె గ్రామానికి చెందిన రైతులు జిల్లా నారాయణ, శ్రీనివాసులు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకిరెడ్డి చెరువు సమీపంలో నాలుగు ఎకరాల, అరటి తోటను సాగు చేస్తున్నారని,రెండు రోజులుగా వరసగా గుంపులు గుంపులుగా అడవి పందులు వచ్చి, పంటను నాశనం చేస్తుండడంతో, సుమారు 80 వేల రూపాయలు వరకు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అడవి పందుల బారిన పడి, పంట నష్టపోయిన రైతులకు, ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## టెట్ దరఖాస్తు ఫీజు తగ్గించాలి

- పిహెచ్. డి స్కాలర్, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఉస్మానీయా యూనివర్సిటి
- బత్తిని మద్దిలేటి



**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :**
ఉపాధ్యాయ అర్హత పరిక్ష(టెట్)కు దరఖాస్తు ఫీజు పెంచడంతో పేద, మధ్యతరగతి నిరుద్యోగులపై అధికభారం పడి, మెగా డిఎస్సి కి దూరమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయాని ఉస్మానీయా యూనివర్సిటి బిఆర్ఎస్ విద్యార్థి నాయకుడు, పిహెచ్.డి స్కాలర్ బత్తిని మద్దిలేటి అన్నారు. సోమవారం ఆయాన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టెట్ ఒక పేపర్ దరఖాస్తు ఫీజు రూ. 200 ఉండగా కాంగ్రెస్ పరభుత్వం దాన్ని రూ. 1000 పెంచింది. రెండు పేపర్ల కు గాను గతంలో రూ. 300 ఉండగా ప్రస్తుతం రూ. 2000 లకు పెంచడం సరికాదని అన్నారు. టెట్ పరిక్ష సెంటర్లు కేవలం 11 జిల్లా కేంద్రాలకు పరిమితం చేయడం వలన నిరుద్యోగులపై అధిక ఆర్థికబారం పడుతుందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పరిక్ష కేంద్రాలను ఎర్పాటు చేయాలన్నారు. 7 లక్షల మంది నిరుద్యోగులను పరిధిలోకి తీసుకుని దరఖాస్తు ఫీజు తగ్గించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పక్షమని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు రెట్లు ఫీజు పెంచి తన అసలు స్వాభావన్ని ప్రదర్శించిందని దయ్యబట్టారు. ఫీజులు తగ్గించనిచో నిరుద్యోగలంత కలసి రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్తామని అన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు



**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, ప్రెస్ క్లబ్, ఉపాధ్యక్షులు, కే రవిశంకర్ గౌడ్, కాటెపాగ హుస్సేన్, సంతోష్ యాదవ్, డి రవికుమార్, ఆంజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కోశాధికారి రామకృష్ణారెడ్డి, కార్యదర్శి కట్టమంచి శేఖర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ హోలీ వేడుకలు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, ఇందిరా పార్కు, స్వామి వివేకానంద చౌరస్తా, పాలిటెక్నిక్ కళాశాల ముందు గల చత్రపతి శివాజీ చౌరస్తా నుంచి పొట్టి శ్రీరాములు చౌరస్తా వరకు భారీ ర్యాలీగా వెళ్లి హోలీ పండుగ ఉద్దేశించి పలువురు జర్నలిస్టులు తమ తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. ఆటపాటల మధ్య ఆనంద కేళీలతో అందరిని ఆకట్టుకునే విధంగా స్నేహపూర్వకంగా ప్రశాంతంగా హోలీ పండుగ వేడుకలను జర్నలిస్టులు జరుపుకోవడం పట్ల పట్టణ ప్రజలు అభినందించారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట జర్నలిస్టులు బారులు తీరి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీసులతో స్నేహపూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రజా వాగేయకారుడు కళాకారుడు కవి రాజారాం ప్రకాష్, తన ఆటపాటలతో జర్నలిస్టుల హోలీ ఉత్సవాలు పాల్గొని అందర్నీ ఆకట్టుకునే విధంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి సాయిరాం, పూరి సురేష్, గంధం రవికుమార్, కాగితాల గోపాల్, ప్రవీణ్ కుమార్, చక్రవర్తి యాదవ్, బుద్ధారం రవికుమార్, చిన్న , ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు గంధం గట్టయ్య, వెంకటస్వామి ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు వాల్మీకి సంఘం రాష్ట్ర కన్వీనర్ మండల దేవన నాయుడు వివిధ ప్రజాసంఘాల నాయకులు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరిక



**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా రేవెల్లి మండలం చెన్నారం గ్రామం నుండి గొల్లపల్లి గ్రామం నుండి 100 మంది బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన డాక్టర్ జి చిన్నారెడ్డి ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా రేవల్లి మండలం చెన్నారం గ్రామం నుండి గొల్లపల్లి గ్రామం నుండి 100 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ జెడ్పిటిసి ఆర్ రాజేశ్వర్ రెడ్డి, చెన్నారం మాజీ సర్పంచ్ భాస్కరరావు, ఎంపిటిసి వల్లమ్మ శాంతయ్య, బందెల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీనియర్ నాయకులు బంకలగిరిబాబు, మేస్త్రి గుణగంటి శ్రీనివాసులు, బంకలరాములు, బంకలరాజు, బండారు బుచ్చన్న, ఆంజనేయులు, బాలయ్య, మహేష్, బంకల కురుమయ్య, పరశురాముడు, బంకల రాజు, కార్యకర్తలు తదితరులు బీఅర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినారు.

## మండలం లో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్

- కాంగ్రెస్ లోకి కొనసాగుతున్న వలసలు
- కండువా కప్పి సాధారంగా ఆహ్వానించిన జిల్లేల చిన్నారెడ్డి



**టీ మీడియా, మార్చి 25, రేవల్లి :**
తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత మండలం లోనీ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రోజు రోజుకు వేరే పార్టీ ల లోకి వలసలు వెళ్తూ బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయి బలహీనం అవుతున్నది. తాజాగా సోమవారం గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్రం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా, రేవల్లి మండల పరిధిలోని చెన్నారం, గొల్లపల్లి గ్రామాలకు చెందిన వారు బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో కి అడుగు పెట్టారు. ఉమ్మడి మండలం మాజీ జెడ్పిటిసి ఆర్. రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కరరావు, చెన్నారం ఎంపీటీసీ వల్లమ్మ శాంతయ్య, బందెల రవీందర్ రెడ్డిల ఆధ్వర్యంలో సుమారుగా 80 మంది బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కండువా కప్పి సాధారంగా పార్టీ లోకి ఆహ్వానించారు. వీరిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బంకల గిరిబాబు, మేస్త్రి గుణగంటి శ్రీనివాసులు, బంకల రాములు, బంకల రాజు, బండారు బుచ్చన్న, ఆంజనేయులు, బాలయ్య, మహేష్, బంకల కురుమయ్య కార్యకర్తలు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## గడ్డ బస్వాపుర్ లో ఘనంగా హోలీ వేడుకలు

**టీ మీడియా, మార్చి 25, చిన్నంబావి:**
చిన్నంబావి మండలం లోని గడ్డ బస్వాపూర్ గ్రామంలో ఘనం గా హోలీ సంబరాల లో మునిగి తేలిన యువకులు మహిళలు చిన్నారులు చిన్న పెద్ద కుల మత వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి ఆట పాట లతో ఆనందోత్సాహాల తో హోలీ పండుగ రంగు రంగుల తో జరుపుకున్నారు. చిన్నారులు గ్రామం లోని రోడ్ల వెంట అల్లరి చేస్తూ రోడ్ల పై కనిపించిన వారికి రంగులు చల్లుతూ, తిరుగుతూ గ్రామం లో చిన్నారులు సందడి చేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో "హోలీ" సంబరాలు




**టీ మీడియా, మార్చి 25, గోదావరిఖని:**
బిజెపి చెన్నూరు అసెంబ్లీ ప్రబారి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో హోలీ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రంగులు వేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరిశెట్టి మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, విశ్వాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## "హోలీ" సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే




**టీ మీడియా, మార్చి 25, గోదావరిఖని:**
హోలీ పండుగ వ ు ర స్క రి ం చ ు కొ ని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ రాజ్ ఠాగూర్ సోమవారం ప్రజలు,కాంగ్రెస్ నాయకులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొని, రంగులు వేసి హోలీ సంబరాలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరిలో ఆనందాన్ని ఇచ్చే రంగుల పండుగ హోలీ నేడు ఒకరి పై ఒకరు రంగులు వేసుకొని తమ మధ్య ఉన్న అనుబంధాన్ని, స్నేహాన్ని చాటుకునే సరికొత్త పండుగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**టీ మీడియా, మార్చి 25, రేవల్లి :-**
ఎమ్మెల్యే అభయ హస్తం ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. గోపాల్ పెట్ట మండలంలోని పోలికేపహాడు గ్రామానికి చెందిన వడ్డెమాను బక్కన్న మృతి చెందారు. ఈ విషయం ఉమ్మడి మండలం ఇంచార్జ్ మంద సత్య శీలా రెడ్డి వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి సోమవారం మృతుని కుటుం బానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ గ్రామస్థులమీద జులుం



**టీ మీడియా, మార్చ్ 25,ఎండపల్లి:**
మండలం గుల్లకోట గ్రామం నుండి, చెర్లపల్లి గ్రామం విడిపోయి గ్రామపంచాయతీ ఏర్పడి గత 20,సంవత్సరాలు కావస్తుంది రెండు గ్రామాల మధ్య రెవిన్యూ అధికారులు సరిహద్దులు ఏర్పాటు చేయక పోవడం చాలా రోజులుగా భూ సరిహద్దుల సమస్య రోజు రోజుకు పెరుగుతూ సోమవారం ఇరు గ్రామాల మధ్య ఘర్షణ కు దారి తీసింది.చర్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు సోమవారం సమీపంలో ఉన్న ఎక్కల దేవి గుట్టకు ఉపాధి కూలీ పనులకు వెళ్తుంటే గుల్లకోట మాజీ సర్పంచ్ తిరుపతి,చెర్లపల్లి గ్రామస్తులను అడ్డుకొని మా సరిహద్దులో ఉన్న గుట్టకు ఉపాధి పని విషయంలో కానీ ఎ విషయంలో కానీ అడుగుపెట్టొద్దని హెచ్చరించారు.దీంతో ఇరువర్గాల మధ్య జరిగిన వాగ్వివాదం ఘర్షణ తోపులాటకు దారి తీయగా రెండు గ్రామాల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.ఇటీవల ఎగ్గేల గుట్టకు ఉపాధి కార్మికుల తవ్వకాల్లో బయట పడ్డ దేవుడి విగ్రహాలకు,పూజలు నిర్వహించడానికి వెళ్తున్న భక్తులను సైతం అడ్డుకున్నారని చర్లపల్లి గ్రామస్తులు వాపోయారు మాజీ సర్పంచ్ తిరుపతి మీద తగు చెర్యలు తీసుకువాలని ఇరు గ్రామాల మధ్య ఎలాంటి గొడవలు కాకుండ పోలీస్ లు రెవిన్యూ అధికారులు తక్షణమే స్పందించి సమస్య పరిష్కరించాలనీ గ్రామస్థులు కోరారు.